www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 28 జూన్ 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



నీట్ ర్యాంకర్‌కు ఎంఎల్‌ఎ అభినందన

ప్రజాశక్తి-ఆలమూరు

ఎపి ఎంసెట్(మెడిసిన్)లో 578 ర్యాంక్, ఆల్ ఇండియా నీట్‌లో ఓపెన్ కేటగిరీలో 5423 ర్యాంక్ సాధించిన చొప్పెల్లకు చెందిన కోలాటి వెంకటరావు కుమార్తె కోలాటి ఆశ్రితను మంగళవారం కొత్తపేట ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి అభినందించి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం ఆమెకు ప్రోత్సాహకంగా రూ.10వేలు అందజేశారు. ఎంఎల్‌ఎ వెంట ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, నేతలు తోరాటి రాంబాబు, దంగేటి బాపణయ్య, జాంపోలు మాణిక్యం, దియ్యన పెద్దకాపు, వాసన రాజు, తోరాటి దుర్గారావు, జిలగం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



ఆశ్రితను సత్కరిస్తున్న ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి

అమలాపురంలో ట్రాఫికర్

- రోడ్ల పక్కనే ఆక్రమణలు
- ట్రాఫిక్ సమస్యతో అవస్థలు
- చర్యలు చేపట్టాలని పట్టణవాసుల విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడి సంవత్సర కాలం పూర్తయింది. జిల్లాలో నేటికీ పలు సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. వీటిలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య పట్టణంలో జఠిలంగా మారింది. అమలాపురం జిల్లా కేంద్రంగా మారినా కూడా ట్రాఫిక్ సమస్య పట్టణాన్ని పట్టి పీడిస్తుంది. అమలాపురంలో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ప్రధానంగా ఇరుకు రహదారులు నిబంధనలు పాటించని వాహన చోదకులు సరైన పార్కింగ్ ప్రదేశాలు లేకపోవడం రహదారిపైనే పార్కింగ్ చేయడం మరోవైపు రోడ్డుకి రెండు వైపులా ఆక్రమణలు ప్రధాన కారణంగా ఉన్నాయి. దీంతో సాధారణ ప్రజలు ఏదైనా పనితో రోడ్డుపై అడుగు పెట్టాలంటే హడలెత్తిపోతున్నారు. ఏ ప్రధాన కూడలికి వెళ్లినా ఈ ట్రాఫిక్ వలయంలో చిక్కుకుని ఉక్కిరిబిక్కిర అవాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు.

పట్టణంలో సుబ్బారాయుడు చెరువు నుంచి హైస్కూల్ సెంటర్ , శ్రీరాంపురం, ముస్లిం వీధి, ముమ్మిడివరం గేట్ ,నల్ల వంతెన, ఎర్ర వంతెన, కె.అగ్రహారం, గడియార స్తంభం సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, ఈదరపల్లి వంతెన వంటి ప్రధాన రహదారుల్లో నిత్యం వాహనాలు నిలిచి ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారవుతోంది. నగరంలో ప్రధాన కూడళ్లలో సిగ్నల్ లైట్లు వ్యవస్థ ఏర్పాటు చేశారు కానీ సాంకేతిక కారణాలతో ఇంకా ప్రారంభించలేదు. ప్రస్తుతానికి ట్రాఫిక్ సిబ్బందితోనే ప్రధాన కూడలలో ట్రాఫిక్ లో నియంత్రించడం జరుగుతుంది. ప్రస్తుతం అమలాపురం పట్టణం జిల్లా కేంద్రం అయింది కనుక ప్రధాన కూడలలో సిగ్నల్ లైట్లు వ్యవస్థ పునరుద్ధరించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ఈదరపల్లి, నల్ల వంతెన, ఎర్రవంతన ప్రాంతాల్లో ఇప్పుడున్న వంతెనలు కాకుండా అదనంగా మరో మూడు వంతెనలు నిర్మిస్తే ఈ ట్రాఫిక్ సమస్య చాలా వరకు పరిష్కారం అవుతుందని అధికారులకు తెలుసు కానీ ఆ విధంగా చర్యలు చేపట్టడం లేదు. మున్సిపాలిటీ వారు గతంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి రోడ్డు వెడల్పు చేసే పని ప్రారంభించినా మరలా ఆక్రమణదారులు యథావిధిగా రోడ్డుకి ఇరువైపులా ఉన్నా ఖాళీ స్థలం లో అక్రమలు మొదలుపెట్టేశారు.

ప్రధానంగా అమలాపురం పట్టణంలోకి ప్రవేశించడానికి ఈదరపల్లి వంతెన వద్ద నిత్యం ట్రాఫిక్ రద్దీతో వాహనాలు ఎక్కడకక్కడ గంటలకు నిలిచిపోతున్నాయి. అలాగే సాయంత్రం వేళలో పట్టణంలో ఉన్న కళాశాలలు, పాఠశాలలకు చెందిన బస్సులు ఒకే సమయంలో అన్ని బస్సులు రోడ్లపైకి రావడంతో సాయంత్రం వేళ ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. అలాగే సరుకు తరలించే భారీ వాహనాలు అమలాపురం పట్టణంలోకి అనుమతి లేకున్నా ట్రాఫిక్ సిబ్బంది చేతివాటంతో అక్కడక్కడ పట్టణంలోనికి ప్రవేశించిన లారీలు ట్రాఫిక్ సమస్యకు మరో కారణం అవుతున్నాయి. అమలాపురం పట్టణంలో రోడ్లు పూర్తిగా వెడల్పు చేయాలని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రధాన కూడల్లలోలో సిగ్నల్ లైట్లు వ్యవస్థ మెరుగుపరచాలని వన్ వే నిబంధనలు అమలు చేస్తే కొంత ట్రాఫిక్ సమస్య తగ్గవచ్చు అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



ఈదరపల్లి వద్ద ట్రాఫిక్ కారణంగా నిలిచిపోయిన వాహనాలు



ఆర్‌టిసిబస్టాండ్‌సమీపంలోరోడ్డుపక్కనస్థలంఆక్రమించిన దుకాణదారుడు

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

మంత్రి వేణుకు శేరిలంక గ్రామస్తుల వినతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఇళ్ల స్థలాలు ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు ఐలాండ్ గ్రామమైన శేరిలంక గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మంత్రి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శేరిలంక గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో అధిక శాతం తాటాకుల ఇళ్ళు ఉన్నాయని, వర్షాలకు వరదలకు ఐలాండ్ గ్రామం తమకు ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా గహాలు నిర్మించాలని మంత్రిని వేడుకున్నారు. అదేవిధంగా గ్రామంలో సిమెంట్ రోడ్లు లేక వర్షాకాలం ఇక్కట్లకు గురవుతున్నామని గ్రామంలో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఐలాండ్ గ్రామం శేరిలంక లో అధిక శాతం తాటికిళ్లు దర్శనమిస్తున్నాయి. దీంతో గ్రామ సర్పంచ్ గ్రామస్తులు ఇళ్లకోసం మంత్రిని అడిగారు. అదేవిధంగా గ్రామంలో ఆర్ఒ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. దీంతోపాటుగా ఐలాండ్ మొత్తం ప్రతి ఏటా ఆగస్టులో వచ్చే వరదలకు గోదావరిలో కొట్టుకుపోతుందని దీనికి రివట్మెంట్ చేయించాలని, గోదావరిలో గ్రోయిన్ లను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు మంత్రిని కోరారు. దీనిపై హెడ్ వర్క్స్ అధికారులతో మాట్లాడతానని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇక్కడ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టపరిచేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. అనంతరం మంత్రి గడప..గడపకూ ప్రభుత్వ కార్యక్రమాన్ని వివరించారు. ఇక్కడ పాఠశాల విద్యార్థులతోనూ ఆయన మాట్లాడారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ పండు గోవిందరాజు, డిసిఎంఎస్ డైరెక్టర్ పెట్ట శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు వరలక్ష్మి, ఎంపిపి పంపన నాగమణి, గ్రామ సర్పంచ్ భద్రరావు, ఎంపిడిఒ ఎన్.శ్రీనివాస్, తహశీల్దార్ వైద్యనాథ శర్మ, ఎంపిటిసి సభ్యులు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



మంత్రి వేణుతో మాట్లాడుతున్న గ్రామస్తులు

జంతు వధకు పాల్పడితే చర్యలు : ఎస్‌పి

జిల్లా ఎస్‌పి ఎస్.శ్రీధర్

ప్రజాశక్తి-అమలాపురం

ఈ నెల 29న బక్రీద్ పండగ సందర్భంగా ఎపి హై కోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో ఏవిధమైన జంతువుల అక్రమ రవాణా, జంతువధలకు పాల్పడకూడదని ఎస్‌పి ఎస్.శ్రీధర్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ యానిమల్ వెల్ఫేర్ బోర్డు మార్గదర్సకాలను పాటించాలన్నారు. కోనసీమ జిల్లా నోడల్ ఆఫీసర్‌గా డిసిఆర్‌బి, సిఐ డి.వెంకటేశ్వర రావు నియమించినట్లు తెలిపారు. బక్రీద్ సందర్భంగా జంతు వధలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు.

శ్యామ్ మణికంఠ మృతిపై విచారణకు డిమాండ్

ప్రజాశక్తి-కొత్తపేట

జూనియర్ ఎన్‌టిఆర్ అభిమాని మేడిశెట్టి శ్యామ్ మణికంఠ మృతిపై వారి తల్లిదండ్రుల అనుమానాలు నివృత్తి చేయాలని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా టిడిపి నాయకులు బండారు సత్యానందరావు, రెడ్డి సుబ్రహ్మణ్యం, దాట్ల బుచ్చిబాబు, గంటి హరీష్ మాధుర్, మోక ఆనంద సాగర్ మంగళవారం డిమాండ్ చేశారు. కొత్తపేట మండలం మోడేకుర్రు శివారు కడలివారిపాలెంలో శ్యామ్ మణికంఠ అనుమానాస్పద మృతిపై టిడిపి నేతలు మృతుని తల్లిదండ్రులతో కలిసి కొత్తపేట పోలీస్ స్టేషన్లో సీఐని కలిసి మాట్లాడారు.

అనంతరం రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ నాయకులు మృతుడు శ్యామ్ మణికంఠ కుటుంబానికి అండగా ఉంటారని అన్నారు.

మనోభావాలు దెబ్బతీసేందుకే అసత్య ప్రచారం

రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్

ప్రజాశక్తి-అమలాపురం

వైసిపి శ్రేణుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రతిపక్షాలు తనపై అసత్య ప్రచారం చేస్తున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. మంగళవారం అమలాపురంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ సిఎం జగన్ తనను మొదటి కేబినెట్ మంత్రిగా తీసుకుని గౌరవించారన్నారు. రెండో విడత కేబినెట్‌లో ప్రమోషన్ ఇచ్చి రవాణా శాఖ కేటాయించారన్నారు. కొన్ని రోజులుగా తనపై లేనిపోని ప్రచారం చేస్తున్నారని, నేను ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రినని అన్నారు. సిఎర్‌కు తన పట్ల పూర్తి విశ్వాసం ఉందన్నారు. తాను ఎప్పుడూ వైసిపికి వీర విధేయుడినని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు లేనిపోని గందరగోళం సృష్టించి స్థానికంగా లబ్ది పొందాలని ప్రయత్నిస్తున్నారని మంత్రి విశ్వరూప్ మండిపడ్డారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఒంటెద్దు వెంకన్న నాయుడు, బద్రి బాబ్జి, జెడ్‌పిటిసి సభ్యుడు హరిబాబు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బహుమతి అందజేస్తున్న సర్పంచ్ సతీష్‌కుమారి

పేద విద్యార్థుల ప్రోత్సాహానికే 'ఆణిముత్యాలు'

ప్రజాశక్తి-రామచంద్రపురం

పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆణిముత్యాలు, అమ్మఒడి, నాడు-నేడు విద్యాదీవెన వంటి కార్యక్రమాలను అమలుచేస్తోందని వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి అన్నారు. వెంకటాయపాలెం జెడ్‌పి స్కూల్లో ఏర్పాటు చేసిన ఆణిముత్యాలు కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సర్పంచ్ సతీష్‌కుమారి మాట్లాడారు. అనంతరం టెన్త్ లో ప్రథమ, ద్వితీయ,తృతీయ శ్రేణి విద్యా ర్థులకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు కణితి వెంకటేశ్వరి, విద్యాకమిటీ ఛైర్మన్ లావణ్య భారతి, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

30న 'మండపేట' మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 30న నిర్వహిస్తారని ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి మంగళవారం తెలిపారు. సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు హాజరుకావాలన్నారు. కౌన్సిల్ సమావేశంలో చర్చించబోయే అంశాల అజెండాను మంగళవారం విడుదలచేశారు.

కార్టూ'నిజం'



దీనికి బటన్ నొక్కడం కుదర్దయాంటే వినిపించుకోరేం..!!!

పంట రుణాలు మంజూరు చేయాలి

బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

సొంత భూమిలేని వ్యవసాయ వత్తిదార రైతులకు మేలు చేకూర్చేందుకు పంట రుణాలు మంజూరుచేయాలని బ్యాంకర్లను డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కోరారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో బ్యాంకర్లు అధికారులతో జిల్లా సంప్రదింపులు, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికనికి గాను జిల్లా కలెక్టర్ కమిటీ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమన్నారు. ప్రస్తుతం వ్యవసాయ కార్మికుల సంఖ్య నానాటికి తగ్గిపోతున్న నేపథ్యంలో వ్యవసాయ యాంత్రీకరణ ఫామ్ మేకనైజేషన్ కొరకు విరివిగా రుణాలు కలిపించాలని బ్యాంకర్లను కోరారు. గ్రామాలలో కనీసం ఐదు సంవత్సరాలుగా నివాసం ఉంటూ వ్యవసాయ వత్తిదారులుగా ఉన్న రైతులకు ఆర్‌బికె వ్యవసాయ సహాయకులు, విఆర్ఒ ద్వారా గుర్తించి వ్యవసాయ అధికారులు, తహశీల్దార్ల ఆమోదంతో పంట రుణాలు కల్పించేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా జాతీయ బ్యాంకులైన భారతీయ స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల అధికారులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ వత్తిదార రైతులకు స్టేట్ బ్యాంకు రూ.10 కోట్లు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో రూ.10 కోట్లు పంట రుణాల మంజూరుచేయాలన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా 10 గ్రామాలను 10 మండలాల నుండి ఎంపిక చేశామన్నారు. ఐదు మండలాల నుంచి ఐదు గ్రామాల్లో గ్రూపు రుణాల మంజూరుకు చర్య లు తీసుకున్నామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 1000 మంది వ్యవసాయ వత్తిదార రైతులకు మొదటి దశలో రుణాలు కల్పనకు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ప్రాధాన్యత సెక్టార్ అయిన వ్యవసాయ రంగంతోపాటు కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమ స్థాపనకు బ్యాంకర్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు ద్వారా ముందుకు వచ్చి యూనిట్ల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. బ్యాంకర్లు తమ బ్రాంచ్ లు పరిధిలో ఔట్రీచ్ కార్యక్రమాలు రైతులతో నిర్వహించి వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల డెమోను వివరిస్తూ ఆయా పరికరాల పై ఆసక్తి ఉన్న రైతాంగానికి రాయితీపై రుణా లు కల్పించాలన్నారు. వర్జిన్ కోకోనట్ ఆయిల్ కొబ్బరి విలువ ఆదారిత పరిశ్రమలకు స్థానికంగా మంచి పొటెన్షియల్ ఉందని సూక్ష్మ, చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలు ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం గ్రామీణ ఖాదీ పరిశ్రమలను విరివిగా ప్రోత్సహించి స్థానిక ప్రజానీకానికి ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం ద్వారా జీవనోపాదులు మెరుగుపరచాలని ఆకాంక్షించారు. రైతు సంక్షే మమే పరమావధిగా వారి అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక చేయూత ను, రాయితీలు ద్వారా ప్రోత్సహిస్తూ నిర్దేశిత లక్ష్యాలు బ్యాంకర్లు అధికా రులు చేరుకోవాలని సూచించారు. ప్రస్తుత తరుణంలో విద్యుత్‌శక్తికి అత్యంత డిమాండ్ ఉన్నందున సాంప్రదాయ సౌరశక్తి యూనిట్లు రాయితీపై నెలకొల్పుకునేందుకు అన్ని విధాల ప్రోత్సహించాలని బ్యాంకర్లకు సూచించారు. విద్యా రుణాలు కల్పనపైనా సమీక్షించారు.

ఆర్‌బిఐ లీడ్ మేనేజర్ పూర్ణిమ మాట్లాడుతూ ప్రతి బ్రాంచ్ నిర్దేశిత లక్ష్యాలు చేరుకునే విధంగా అధికారుల సమన్వయంతో ముందుకు సాగా లన్నారు. కన్వీనర్ కాకి సాయి మనోహర్ మాట్లాడుతూ బ్యాంకు రుణంతో ముడిపడి ఉన్న యూనిట్ల గ్రౌండింగ్లో బ్యాంకర్లు కీలక భూమికి పోషించి ప్రభుత్వ ఆశయ సాధనకు పాటుపడాలన్నారు. గ్రామీణాభివద్ధిలో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని ఆ దిశగా బ్యాంకులు తమ వంతు సహకారం అందించి ఆర్థిక చేయూతను వెసులుబాటును కల్పించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ పి.శ్యాంబాబు గత సమావేశంలో తీర్మానించిన అంశాలపై తీసుకున్న చర్యలను బ్యాంకు బ్రాంచ్ వారీగా లక్ష్యాలు సాధించిన పురోగతిని విశదీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ పథక సంచాలకులు వి.శివశంకర్ ప్రసాద్, మత్స్యశాఖ జెడి షేక్ లాల్ మహమ్మద్, జిల్లా పరిశ్రమల కేంద్రం ఎడి శివరాం ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎ.బోసు బాబు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో బ్యాంక్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

వైసిపి కార్యకర్త ఆకస్మిక మృతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎన్.కొత్తపల్లి పంచాయతీ కొంకివారి పేటకు చెందిన వైసిపి కార్యకర్త కొంకి రమేష్ (31) మంగళవారం ఆకస్మికంగా మృతి చెందాడు. మృతుడు రమేష్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఆ కుటుంబాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. మంచి పార్టీ కార్యకర్తను కోల్పోయామని మంత్రి విశ్వరూప్ ఆవేదన వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ బొడ్డు నాగేశ్వరరావు (బుజ్జి),సహకార సొసైటీ అధ్యక్షులు నడింపల్లి వాసురాజు,కుంచే చిన్ని తదితరులున్నారు.



గణ సంతోష్ అభినందిస్తున్న ఛైర్మన్ పండు

నవోదయకు సంతోష్ ఎంపిక

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

బండారులంక దంగేటివారి పాలెం ఎంపిపికి చెందిన రాయుడు గణ సంతోష్ ఇటీవల జరిగిన నవోదయ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన తల్లితండ్రుల కమిటీ సమావేశం లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు సంతోష్ ను అభినందించారు. ముందుగా హెచ్‌ఎం పేపకాయల చంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాలు గురించి వివరించారు. పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ బట్టు పండు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి గురించి తెలియజేశారు. కమిటీ సభ్యులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోటిపల్లి రేవు బహిరంగ వేలం వాయిదా

ప్రజాశక్తి-రామచంద్రపురం

కోటిపల్లి రేవుకు ఈనెల 28న వేలం జరగనున్న బహిరంగ వేలం వాయిదా వేస్తున్నట్లు ఎంపిడిఒ ఎన్.శ్రీనివాస్ మంగళశారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు విక్రయించి బుధ వారం బహిరంగ వేలం నిర్వహించి, టెండర్లను ఖరారు చేయాల్సి ఉంది. అయితే మంగళ వారం రాత్రి వరకు కాంట్రాక్టర్లు ఒక్క దరఖాస్తు కొనుగోలు చేయలేదు. దీంతో కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో కోటిపల్లి రేవు బహిరంగ వేలం వాయిదా వేశారు. అయితే మళ్లీ వేలం ఎప్పుడు నిర్వహిస్తామనేది జిల్లా పరిషత్ అధికారులతో సంప్రదించి నిర్ణయిస్తామని ఎంపిడిఒ తెలిపారు.

జగనన్న సురక్షపై అవగాహన

ప్రజాశక్తి-యంత్రాంగం

జగనన్న సురక్ష కార్యక్రమంపై మంగళవారం పలుచోట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **మండపేట** మండలంలోని పాలతోడు గ్రామంలో జరుగుతున్న జగనన్న సురక్ష, స్వమిత్ర సర్వేలను రామచంద్రపురం ఆర్‌డిఒ సింధు మంగళవారం పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరును సచివాలయ సిబ్బంది, వాలంటీర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏడిద గ్రామ సచివాలయంలో జగనన్న సురక్షపై అవగాహన కల్పించారు కార్యక్రమాల్లో తహశీల్దార్ రాజేశ్వరరావు, ఎంపిడిఒరాజు, ఆర్ఐ గౌరి, పంచాయతీ కార్యదర్శులు వెంకటరామారెడ్డి, వీర్రాజుతదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** కపిలేశ్వరపురం మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం జూలై నెల 3 నుంచి ప్రారంభం కానున్నట్లు ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరితో మాట్లాడుతూ కపిలేశ్వరపురం మండలంలో నిర్వహించనున్నన జగనన్న సురక్ష కార్యక్రమం వివరాలను తెలియజేశారు 3న వెదురుమూడి, 4న నేలటూరు, 5న. అంగర -2 , 6న వడ్లమూరు, 7న కాలేరు, 10న అంగర -1, 11న టేకి -1, 12న పడమర ఖండ్రిక, 13న వాకతిప్ప, 14న టేకి -2, 15న కోరుమిల్లి -1, 17న నల్లూరు, 18న కపిలేశ్వరపురం-1, 19న మాచర, 20న తాతపూడి, 21న కోరుమిల్లి-2, 22న వల్లూరు, 24న కపిలేశ్వరపురం-2, 25న. అద్దంకి వారి లంక, 26న కేదార్లంక, గ్రామాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మండల స్థాయి అధికారులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొనున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. .**ఆత్రేయపురం** జగనన్న సురక్ష పథకం కార్యక్రమంపై ఎంపిడిఒ నాతి బుజ్జి మంగళవారం బొబ్బర్లంక గ్రామంలో పంచాయతీ వద్ద కార్యదర్శి, మరియు సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లతో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ వాలంటీర్లు ప్రతి కుటుంబాన్ని విజిట్ చేసి సర్టిఫికెట్ల కోసం అవసరం అయిన డాక్యుమెంట్ లు తీసుకోవాలన్నారు. సచివాలయంలో టోకెన్లను సర్వీస్‌ల నమోదు, సర్టిఫికెట్లు అప్రూవల్ చేసి ప్రింట్ తీసుకోవాలన్నారు. ప్రతి వాలంటీర్ తమ పరిధిలో ఉన్న ప్రతి కుటుంబంకి అవగాహన కల్పించి ఆదాయ, కులం సర్టిఫికెట్ లు ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు. **ఆలమూరు** జగనన్న సురక్ష' కార్యక్రమంలో భాగంగా గ్రామానికి మండల అధికారులు వచ్చేసరికి 11 రకాల సేవలు ప్రజలకు అందించడానికి సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు సిద్ధంగా ఉండాలని ఎంపిడిఒ కె.జాన్ లింకన్, తహశీల్దార్ ఐపి.శెట్టి పేర్కొన్నారు. వారి ఆధ్వర్యంలో మంగళవారం మండలం జొన్నాడ సచివాలయంలో సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లుకు కలిపి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సర్పంచ్ కట్టా శ్రీనివాస్ అధ్యక్షతన వహించిగా సురక్ష కమిటీ మండల కన్వీనర్లు తమ్మన శ్రీనివాస్, నామాల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందజేసిన ప్రభుత్వం. ఏ కారణంతోనైనా ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ఈ జగనన్న సురక్ష ద్వారా ఇంటింటికి వెళ్లి వివరాలు తెలుసుకుంటారన్నారు. నెలరోజులపాటు ఎటువంటి సర్వీస్ ఫీజులు లేకుండా వాటిని ఉచితంగా అందించనుందని ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాంద్ర నాగ మోహన్‌రెడ్డి, మోటుపల్లి వెంకన్న, మోటూరి సురేష్, సచివాలయంసిబ్బంది, విఆర్ఒలు, కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



పాలతోడులో జగనన్న సురక్ష సర్వే రిపోర్ట్ ను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ సింధు

'జగనన్న పాలవెల్లువ'తో పాడికి చేయూత

ప్రజాశక్తి-మామిడికుదురు(పి.గన్నవరం)

గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషకులకు చేయుత నిచ్చేందుకే జగనన్న పాలవెల్లువ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయునున్నదని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ వైద్యాధికారి జి.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం బెల్లంపూడి గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ బండి మహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన గ్రామ సభ కార్యక్రమంలో మహిళా డెయిరీ అసోసియేషన్ సెంటర్ (ఎండిఎసి)కి 11 మంది కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ పశుపోషకులకు మార్గదర్శకులుగా ఎండిఎసి సెంటర్ వ్యవహారిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వైవి.పాలెం సర్పంచ్ యర్రంశెట్టి త్రివేణి, పంచాయతీ కార్యదర్శి వి.రాణి, డ్వాక్రా సిసి.నాగవేణి, జెపివి.రూట్ ఇంచార్జ్ డివికె.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెటర్నరీ వైద్యాధికారి శ్రీనివాస్

కుష్టు నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

జిల్లాలోని మండలాల గ్రామాలలో కుష్టు వ్యాధిని నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా అడిషనల్ డిఎంహెచ్ఒ భరత్ లక్ష్మి అన్నారు మంగళవారం మండలంలోని ర్యాలీ పిహెచ్‌సిలో లెప్రసీ క్యాంపెయిన్ సర్వే వెరిఫికేషన్ లో భాగంగా సందర్శించారు.

ముందుగా గుర్తించాలి

ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ డిఎంహెచ్ఒ మాట్లాడుతూ కుష్టు వ్యాధిని ముందుగా గుర్తించి వైద్యులు సంప్రదిస్తే త్వరగా తగ్గుతుందని అన్నారు సకాలంలో చికిత్స జరగకపోతే పూర్తిగా అంగవైకల్యం సంభవిస్తుందని అన్నారు. ఈ వ్యాధిని అరికట్టడానికి జిల్లా వ్యాప్తంగా 22 మండలాలలో గ్రామాల్లో ఈనెల 26 తేదీ నుంచి వచ్చేనెల 16వ తేదీ వరకు అశా వర్కర్లు, వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహి స్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుష్టు వ్యాధిని అరికట్టడానికి ఎల్‌సిడిసి సర్వేని చేస్తుందని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సునీత దుర్గ భవాని, డిపిఎంఒ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - సీతానగరం

చోరీ కేసులో పోలీసులు మంగళవారం నిందితుని అరెస్టు చేశారు. బుట్టాయగూడెం మండలం బోతప్పగూడెం గ్రామానికి చెందిన పట్టెం కిషోర్ మెగా కంపెనీ లారీపై డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. పురుషోత్తపట్నంలో ఒక గదిలో ఉంటూ ఇంట్లో ఎవరూ లేని సమయంలో చోరీకి పాల్పడ్డాడు. నిందుతుని పోలీసులు పట్టుకుని 58 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. కోరుకొండ సిఐ ఉమామహేశ్వరరావు సిబ్బంది ఎస్‌ఐ సమర్పణరావు, పిసి అశోక్, మరియు అవినాష్‌ను అభినందించారు.

బైకులు ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి-చాగల్లు

ఊనగట్ల శివారు మెయిన్ రోడ్డుపై రెండు బైకులు ఢీకొని గ్రామానికి చెందిన గూడూరి జయ గణేష్ (18) మృతి చెందాడు. మరొకరు గాయపడగా ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్య సహాయం పొందుతున్నారు. మృతుడు జయ గణేష్ చాగల్లు నుండి తన గ్రామానికి ఉనగట్ల గ్రామానికి వస్తుండగా మరో బైకు అతివేగంగా ఢీకొంది. హెచ్‌సి వి.శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ మెడలో గొలుసు అపహరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

తోటపేట మెయిన్ రోడ్డులో సోమవారం రాత్రి ఇద్దరు ఒక మహిళ మెడలో బంగారు చైన్ లాక్కుని పరారయ్యారు. తోటపేట గ్రామానికి చెందిన సావిత్రి రామాలయానికి వెళ్లి వస్తుండగా ఆమె మెడలోని ఎనిమిది కాసుల బంగారు చైన్ లాక్కుని పరారయ్యారు. ఎస్‌ఐ బి.వినోద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.


కేసుల వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి మండపేట

చోరీ కేసుల్లో నలుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు డిఎస్‌పి టిఎస్ఆర్‌కె ప్రసాద్ తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపేట పట్టణంలో ఈ నెల 19న స్థానిక కష్ణ థియేటర్ వద్ద మోటార్ సైకిల్ డిక్కీలో పెట్టిన రూ.62,000 నగదు చోరీపై వచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ అశోక్ రెండు బందాలుగా గాలింపు చేట్టారన్నారు. సోమవారం స్థానిక బైపాస్ రోడ్డులో చిత్తూరు జిల్లాకు చెందిన పి.శరవణ, ఆర్.ప్రకాష్, వి.శామ్యూల్, ఎస్.సత్యవేలు అనుమానాస్పదంగా ఉండగా అదుపులోకి తీసుకుని విచారించారు. మండపేటతో పాటు రామచంద్రపురం, కడియం, పశ్చిమ గోదావరి జిల్లా కోడూరు, పల్నాడు జిల్లా చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, ప్రొద్దుటూరు, తమిళనాడులో వీరు చేసిన నేరాలు వెలుగులోకి వచ్చాయి. వారి వద్ద నుండి మూడు మోటార్ సైకిళ్లు రూ.1,92,300 నగదు స్వాధీన పరుచుకున్నట్లు డిఎస్పి తెలిపారు. వీరిని చాకచక్యంగా పట్టుకున్న టౌన్ ఎస్‌ఐ అశోక్, ఎఎస్‌ఐ చిన్నారావును అభినందించి వారికి నగదు పురస్కారాలను అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వేట్లపాలెం- జి.మేడపాడు కెనాల్ రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. బైకును వ్యాన్ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. పెదబ్రహ్మదేవం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గాయాలకు గురయ్యారు. క్షతగాత్రులను స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం కాకినాడ ఆసుపత్రికి తరలించారు.

సక్రమంగా విధులు నిర్వహిస్తే గుర్తింపు

ప్రజాశక్తి గండేపల్లి

సక్రమంగా విధులు నిర్వహిస్తే తగిన గుర్తింపు ఉంటుందని ఎస్‌పి సతీష్ కుమార్ అన్నారు. గంజాయి కేసులో ఐదుగురు నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన గండేపల్లి ఎస్ఐ వై.గణేష్‌కుమార్, సిబ్బంది నాగేశ్వరావు, సూరిబాబుకు ఎస్‌పి రివార్డ్, ప్రశంసా పత్రాలను అందజేశారు. వీరిని జడ్‌పిటిసి మంగతాయారుబాబు తదితరులు అభినందించారు

అందరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - సామర్లకోట

అందరూ మొక్కలు నాటాలని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సత్యనారాయణ అన్నారు. మంగళవారం తన పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు లేదా పెళ్లి రోజు మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలరన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు దవులూరి సుబ్బారావు, తోటకూర సాయి రామకష్ణ, టి.గంగాధర్, వింజమూరి విశ్వనాథ్, తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

బిసి హాస్టల్ పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని 11వ వార్డులో ఆవార్డు కౌన్సిలర్ కొవ్వాడ బేబీ అప్పన్నబాబుతో కలసి మంగళవారం పర్యటించారు.వార్డులోని బిసి హాస్టల్‌ను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదువు కోవాలన్నారు. అనంతరం వార్డులో ఇంటింటకీ వెళ్లి పారిశుధ్య నిర్వహణ తదితర సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు జంగా శాంతకుమారి, కౌన్సిలర్ మారిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

చిప్కో ఉద్యమ స్వర్ణోత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. ఈ మంగళవారం చింతలూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాఠశాలలోని చెట్టుని హత్తుకుని పర్యావరణం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఉడతా వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రెడిట్ సొసైటీ సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎపి బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ ఉభయ గోదావరి జిల్లాల మేనేజర్ శ్రీకాంత్ అన్నారు. తాళ్లరేవు శివాలయంలో మండలంలోని పలువురు బ్రాహ్మణులకు క్రెడిట్ సొసైటీ అందిస్తున్న సేవలపై అవగాహన కలిగించారు. బ్రాహ్మణ సంక్షేమ సంస్థకు అనుబంధంగా కొనసాగుతూ, బ్రాహ్మణుల ఆర్థిక అవసరాలు తీర్చడానికి సొసైటీ పని చేస్తుందని తెలిపారు. ఎపిలో నివసిస్తూ 18 ఏళ్లు నిండిన బ్రాహ్మణులు రూ.600 చెల్లించి సభ్యులుగా చేరవచ్చున్నారు. దీనిలో రూ.500 వాటా ధనంగానూ, సభ్యత్వం రూ.100 ఉంటుందని తెలిపారు. సభ్యులుగా చేరిన వారు నగదు డిపాజిట్ చేసుకోవడంతో పాటు వ్యక్తిగత రుణాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. మహిళలకు డ్వాక్రా సంఘాల వంటి సేవలు క్రెడిట్ సొసైటీ ద్వారా లభిస్తాయని అన్నారు. యువకులకు రూ.రెండు లక్షల వరకు వ్యాపారాలకు రుణం అందించనున్నట్లు పేర్కొన్నారు. బ్రాహ్మణ ఉద్యోగులకు సొసైటీ ద్వారా సేవలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా సుమారు 20 మంది సభ్యత్వం స్వీకరించినట్లు మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలూరి కాశి బాబు, శివరామకృష్ణ, భాస్కర శర్మ, బాబి, మర్ల ఫణి, హరిబాబు, శ్రవణ్ కుమార్, నాగమణి, పురుషోత్తమ అవధానులు తదితరులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న శ్రీకాంత్

'బచ్చు'లో క్రమశిక్షణతో కూడిన విద్య

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

తమ స్కూల్ విద్యార్థులు ప్రభుత్వ ప్రోత్సాహం, క్రమశిక్షణతో కూడిన బోధన ద్వారా విద్యార్థులు ఏటా ఉత్తమ ఫలితాలు సాధించ గలుగుతున్నారని బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం తోటకూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎం తోటకూర సాయి రామకష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ చందలాడ శ్రీనివాసరావు, వైస్ చైర్‌పర్సన్ పప్పు మాధవి దేవి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పాఠశాలల్లో చేర్పించిన తల్లిదండ్రులు మీ పిల్లల చదువుల విషయంలో ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక సదుపాయాలను ఉపయోగించు కోవాలన్నారు. దీనిలో భాగంగానే సమావేశంలో విద్యార్థులకు ప్రభుత్వం అందించే వివిధ పథకాలను వివరించారు. విద్యార్థులు బడి మానకుండా ఉండాలని, ప్రతి రోజూ సకాలంలో హాజరవ్వాలని కోరారు. తమ పాఠశాల చదువుతో పాటు క్రీడలల్లోనూ వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపి పట్టణ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తాళ్లూరి వైకుంఠం, వి.రాజు, జి.గోవిందు కె.అరుణ, కెవివి.సత్య నారాయణ, ఎఎల్‌వి.కుమారి, కె.శ్రీనివాస్, డివిఆర్ఎన్.వల్లి అధిక సంఖ్యలో తల్లి దండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కోటనందూరు

గ్రామీణ పట్టణ పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్చాలని భీమవరపుకోట సర్పంచ్ జగటాల వీరబాబు అన్నారు. మంగళవారం కోటనందూరు, బొద్దవరం, కెఇ.చిన్నయ్యపాలెం, పి.కొట్టం, భీమవరపుకోటలో ఉన్న ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భీమవరపుకోటలో వీరబాబు మాట్లాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా రంగానికి రాష్ట్రంలో అత్యధికమైన నిధులను కేటాయించి, విద్యా దీవెన, అమ్మ ఒడి విదేశీ విద్య దీవెన, పథకాలను అందిస్తున్నారన్నారు. ఎన్నడూ లేనంత విధంగా కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యా బోధన సాగిస్తున్నారని,పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఎ.శ్రీనివాస్, సర్పంచులు వేగి అప్పలనాయుడు, ఎంపిటిసి కొత్తపెళ్లి మాణిక్యాలరావు, విద్య కమిటీ చైర్మన్ ఉల్లూరి శ్రీను, ఉపాధ్యాయులు ఎన్.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని పెద్దాపురం డిఎస్పి లతా కుమారి పేర్కొన్నారు. సిఐ కె.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఆటో డ్రైవర్లు కొందరు ప్రయాణికులు మర్చిపోయిన విలువైన సామగ్రి సైతం తిరిగి వారికి అప్పగించడంలో సేవాభావం కలిగి ఉంటారన్నారు. పాసింజర్ ఆటో నడుపుతూ కుటుంబ జీవనం సాగించే ప్రతి ఆటో డ్రైవర్ ప్రయాణికులను అందర్నీ క్షేమంగా తమ తమ గమ్యస్థానాలకు చేర్చేందుకు కృషి చేయడమే కాక ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాపిక్ ఎస్.ఐ. గరగారావు, తడితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలందని వారి కోసం 'సురక్ష'

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

అర్హులైనా పథకాలు రానివారి కోసం జగనన్న సురక్షకు శ్రీకారం చుట్టిందని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పేర్కొన్నారు. మంగళవారం సామర్లకోట క్యాంపు కార్యాలయంలో జగనన్న సురక్షా పథకం అమలులో భాగంగా సమీక్షా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంను విజయవంతం చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం, సామర్లకోట మున్సిపల్ చైర్మన్లు బొడ్డు తులసీ మంగతాయారు, గంగిరెడ్డి అరుణ కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** 11 రకాల సేవలను ఉచితంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక అంకయ్యపేటలోని సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎల్ఒ సందీప్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు నీలంశెట్టి అమ్మాజీ, కట్టా రాజబాబు, పట్టణ కన్వీనర్ చింతా శ్రీనివాసరావు తదితరుల పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్ర సిబ్బందిపై దివ్వేది ఆగ్రహం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట వ్యవసాయ విత్తన ఉత్పత్తి పరిశోధన క్షేత్రం పని తీరుపై రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ, వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్ గోపాలకృష్ణ దివ్వేది తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం సామర్లకోటలోని వ్యవసాయ విత్తన పరిశోధన క్షేత్రాన్ని ఆయన జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో పలు ల్యాబ్‌లను ఆయన పరిశీలించారు. రైతుల నుంచి సేకరించిన మట్టి నమూనాల కవర్లపై ఎలాంటి వివరాలు కనిపించకపోవడంతో అధికారులను ప్రశ్నించారు. ఇప్పటివరకు ఎన్ని నమూనాలు రైతుల నుంచి సేకరించారని ప్రశ్నించారు. వ్యవసాయ అధికారుల పనితీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మొబైల్ భూసార పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం అందించిన వాహనాన్ని వినియోగించకుండా వదిలిపెట్టడాన్ని ప్రశ్నించారు. రైతులకు మేలు జరిగే విధంగా భూసార పరీక్షలు మరింత ఎక్కువగా చేయాలని సూచించారు. అనంతరం ఉండూరులోని రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. (జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్ ఎడిఎలు భాస్కరరావు, పద్మశ్రీ, రత్న ప్రశాంతి, మండల వ్యవసాయాధికారి ఇమ్మిడిశెట్టి సత్య, ఎఇఒలు పాల్గొన్నారు.

జగనన్న లే ఔట్లలో సదుపాయాల కల్పన

ప్రజాశక్తి-పెదపూడి

జగనన్న కాలనీల లేఅవుట్లలో త్వరలో డ్రెయిన్లు, రోడ్లు, తాగునీరు సదుపాయాలు త్వరలో ఏర్పాటు చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి, కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి గోపాలకృష్ణ ద్వివేది చెప్పారు. జి.మామిడాడ గ్రామంలోని జగనన్న హౌసింగ్ లేఔట్‌న్ ఆయన, జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా తదితరులు మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.విజయభాస్కర్, తహసీల్దార్ టి.సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లోకి టిడిపి మినీ మేనిఫెస్టో

ప్రజాశక్తి కాకినాడ రూరల్

టిడిపి అధినేత చంద్రబాబు మహానాడులో విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళతామని రూరల్ మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. మంగళవారం వలసపాకల గ్రామంలోని తమ స్వగృహంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. మినీ మానిఫెస్టోను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 'వస్తున్నా మీ గ్రామానికి మీ అనంత లక్ష్మి' కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాల కరపత్రాలతో ప్రతి ఇంటిని సందర్శిస్తామన్నారు. ఈ నెల 29 నుండి కరప మండలం కొంగోడులో కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు.

పలువురికి గుండె వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కోటనందూరు

మండల కేంద్రమైన కోటనందూరులో మోహన్ డాక్టర్ ఆధ్వర్యంలో విశాఖపట్నంకు చెందిన కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సౌజన్య 70 మందికి ఉచితంగా గుండె వైద్య పరీక్షలను నిర్వహించారు. బిసి, సుగర్, ఇసిజి టూడాట్ ఎకో టెస్టులను ఉచితంగా నిర్వహించారు. అల్లిపూడి, కాకరాపల్లి, కోటనందూరు బిహెచ్.కోట, జగన్నాథపురం, తాటిపాక గ్రామాలకు చెందిన ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మంగళవారం రామచంద్రపురం మండల అభివృద్ధి కార్యాలయంలో డ్వాక్రా సమాఖ్య సంఘాల యానిమేటేర్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి మాట్లాడుతూ ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా సిఎం జగన్ పనిచేస్తున్నారని ఆదిశ గా మహిళ సమైక్య సంఘాలు బలోపేతం కావాలన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అభివృద్ధి చెందితే మండల స్థాయిలో మహిళా మాల్స్ ఏర్పాటు చేసేఅవకాశం ఉందన్నారు. సమావేశంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వాసంశెట్టి లావణ్య, కోశాధికారి వాసంశెట్టిపద్మారెడ్డి, డిఆర్‌డిఎ ఎపిఎం నాగరాజు, క్లస్టర్ కోఆర్డినేటర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో తప్పనిసరిగా ప్రభుత్వం ఆదేశించిన మెనూ పాటించాలని రామచంద్రపురం డివైఇఒ పి.శాలెం రాజు అన్నారు. కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల నుండి వివరాలు సేకరించారు. అనంతరం రికార్డులను పరిశీలించి, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు పోషకాలతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందించాలని ఎండిఎం సిబ్బందికి సూచనలు చేశారు. పాఠశాల్లో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి.రామలక్ష్మణ మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పంపిణీ

ప్రజాశక్తి-కొత్తపేట

నియోజకవర్గంలో సుమారు 17 వేల మందికి పైగా ఇళ్ల పట్టాలు అందజేశామని ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం అవిడి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ పాల్గొని సుమారు800 మంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మార్గన గంగాధర్‌రావు, జెడ్‌పిటిసి సభ్యుడు గూడపాటి రమాదేవి, గొల్లపల్లి డేవిడ్ రాజ్, గ్రామ సర్పంచ్ రెడ్డి చంటి, ముత్యాల వీరభద్రరావు, బి.లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సొమ్ముల కోసం అగ్రిగోల్డ్ బాధితుల డిమాండ్

ప్రజాశక్తి-కాకినాడ

అగ్రిగోల్డ్ బాధితులకు సొమ్ములు చెల్లించాలని పలువురు డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు సువార్త పాల్ అధ్యక్షతన కాకినాడ గాంధీ భవన్‌లో మంగళవారం అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు మాట్లాడారు. అగ్రిగోల్డ్ బాధితులందరూ సామాన్య, మధ్యతరగతి ప్రజలని, వారు కాయకష్టం చేసి దాచుకున్న సొమ్ములన్నారు. వైసిపి ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు భరోసా ఇచ్చి ఎన్నికల్లో గద్దెనెక్కి నాలుగేళ్లు గడుస్తున్నా బాధితుల సమస్యల పరిష్కరించడంలో విఫలం అయిందన్నారు. 2024 ఎన్నికల్లో లోపు అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ రూపంలో ఉన్న సొమ్మును చెల్లించాలని లేకుంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను మాజీ సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, జనసేన పార్టీ నేత ఆకుల శ్రీనివాస్, కాంగ్రెస్ నేత దాట్ల గాంధీ రాజు, ఆర్‌పిఐ నాయకుడు పిట్టా వరప్రసాద్, కాల్లూరి కష్ణమోహన్, తోకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఎస్‌పికి 12 వినతులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్ ఏర్పాటు చేసిన డయల్ యువర్ ఎస్‌పి కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. మొదటి రోజు 13 వినతులు రాగా ఈ సమస్యల పరిష్కారానికి ఎస్‌పి తక్షణం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం డయల్ యువర్ ఎస్‌పి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. సమస్యలు విన్నవించుకునేందుకు మంగళవారం బాధితులు 0884- 2371744 నంబర్‌కు చేసి ఫిర్యాదు చేయాలన్నారు.


రోగులతో మాట్లాడుతున్న గోపాలకృష్ణ దివ్వేది

ఆసుపత్రిలో ద్వివేది తనిఖీలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ గోపాల కృష్ణ దివ్వేదీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సిహెచ్‌సిని ఆయన కలెక్టర్ కృతికా శుక్లా తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి వైద్యులు, వైద్య సిబ్బంది కృషి చేయాలని, రోగులకు మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వార్డులో చికిత్స పొందుతున్న పేషంట్లను సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల పట్ల ఆయన సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా,డిసిహెచ్ఎస్ డాక్టర్ విష్ణువర్ధిని, సూపరింటెండెంట్ డాక్టర్ అమల, డాక్టర్లు శ్రీదేవి, సంతోషలక్ష్మి, సమంత పాల్గొన్నారు.

సస్య రక్షణ చర్యలతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పెదబ్రహ్మదేవం గ్రామంలో ప్రముఖ బిఎఎస్ఎఫ్ కంపెనీ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కంపెనీ ప్రతినిధులు పి.గోపాల కష్ణ మాట్లాడుతూ సస్యరక్షణ చర్యలు అవలంబించక పోవడం, అవగాహన లేకపోవడం వల్ల అధిక దిగుబడి పొందలేక నష్టపోతున్నారన్నారు. ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగంలో జరుగుతున్న నూతన పద్ధతులు తెలుసుకుని అనుసరించడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చునన్నారు. వరిలో నూతన ఆవిష్కరణ అయిన ఫేసెట్ అనే మందును ఏకరాకు 400మి.లి. చొప్పున వాడుకోవాలన్నారు. నాట్లు వేసే వరిలో కూడా వాడుకోవచ్చున్నారు. ఈ సదస్సులో అవినాష్, మండవిల్లి వెంకటరావు, సిహెచ్‌వి.జనార్ధన రావు, కె.చిట్టిబాబు, తోటకూర సూర్య ప్రభాకర రావు, పడాల లక్ష్మణ రావు, పెంటపాటి బుజ్జి, పెదబ్రహ్మదేవం, మేడపాడు గ్రామాల రైతులు హాజరయ్యారు.

ఆలయాలు, మసీదులకు భద్రత

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లా వ్యాప్తంగా ప్రముఖ ఆలయాల్లోనూ, మసీదుల్లోనూ ప్రశాంత వాతావరణంలో ప్రార్థన నిర్వహించుకునేందుకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్టు ఎస్‌పి సతీష్ కుమార్ పేర్కొన్నారు. తొలి ఏకాదశి, బక్రీద్ రెండు పండుగలు ఒకే రోజున రావడంతో ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. వివిధ మతాల కులాల సమ్మేళనంతో భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉండాలన్నారు. సంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించి ఇతరుల మనోభావాలకు భంగం కలిగించకుండా ప్రతి ఒక్కరూ మెలగాలన్నారు. సోషల్ మీడియాలో ఏ విధమైన పుకార్లు వదంతులు ప్రచారం చేయొద్దని సూచించారు.

యానాం వార్తలు

29న యువ ఉత్సవం-2023

ప్రజాశక్తి - యానాం

భారత ప్రభుత్వ క్రీడా,యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర యానాం ఆధ్వర్యంలో ఈనెల 29న గురువారం స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో జిల్లాస్థాయి యువ ఉత్సవం 2023 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా యువజన అధికారి తిర్రి గోపి తెలిపారు. ఈ సందర్భంగా తిర్రి గోపి, మన్నే కిరణ్ మంగళవారం ఆర్ఎఒ మునిస్వామి ఉత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించారు. యువ ఉత్సవంలో భాగంగా డ్రాయింగ్, కవిత్వం, కల్చరల్, మొబైల్ ఫోటోగ్రఫీ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా పుదుచ్చేరి రాజ్యసభ సభ్యులు సెల్వ గణపతి, విశిష్ట అతిథులుగా స్థానిక ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పాల్గొంటున్నట్లు తెలిపారు.

ఘనంగా హెలెన్ కెల్లర్ జయంతి

ప్రజాశక్తి - యానాం

హెలెన్ కెల్లర్ 143వ జయంతి ఉత్సవాలను చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక బీచ్ రోడ్ లో ఉన్న ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ముందుగా హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ తన జీవితాంతం వికలాంగుల సమస్యలపై నిరంతరం పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయకుమారి, సుశీల, మహేశ్వరి, చైల్డ్ లైన్ సిబ్బంది జివివిఎస్ తాతారావు, కె.దేవి, శ్రీదేవి, హెచ్.నూకరత్నం, ఎన్.విజయలక్ష్మి, ఎం.గీత పాల్గొన్నారు.

గోడ కూలి బైక్ ధ్వంసం

ప్రజాశక్తి - యానాం

స్థానిక యానాం ఫైర్ స్టేషన్ ప్రక్కనున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయ ప్రహరీ గోడ కూ ఒక బైక్, సైకిల్ ధ్వంసమయ్యాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు.

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - యానాం

యానాం నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు. దరియాలతిప్ప గ్రామానికి చెందిన పులపకూర భైరవమూర్తి తన బైక్‌పై పత్తిగొందు గ్రామానికి తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు.